# "పూర్తవని కథ"

—వి. సావిత్రి

టేబిల్‌క్లాత్‌పై పూలు కడుతూ కూర్చున్న నేను "వదిన గారూ" అన్న పిలుపు విని, త్వరగా వెళ్ళాను. ఆ వచ్చిన విధం మా ఇంటికి నాలుగిళ్ళవతల వున్న సుభద్రమ్మగారు నన్ను చూడగానే ఆవిడ "మరేంలేదు, వదినగారూ, ఒక్కసారి పత్రిక ఇద్దురూ, మళ్ళా గంటలో తెచ్చిస్తాను." అన్నది. పత్రిక పేరు వినగానే, నా ముఖంలో రంగులు మారి చిరుకోపం వచ్చింది. అయినా ఆవిడకు సమాధానం చెప్పాలి కనుక "అబ్బె లేదండి, పత్రిక తెప్పించటం మానేసాను, వుంటే ఇవ్వటానికేం భాగ్యం" అన్నాను. లేనినవ్వును తెచ్చుకొని, సుభద్రమ్మగారు ముఖం చిన్నదిగా చేసుకొని, నేను అట్టే పెట్టుకొని ఇవ్వడంలేదన్నట్టుగా, నా వైపు అనుమానంగా చూస్తూ వెళ్ళిపోయింది. ఇంతకీ, అసలుసంగతి మీకు చెప్పలేదు, పత్రిక పేరు వినగానే కోపం ఎందుకు వచ్చిందో, అసలు పత్రిక తెప్పించడం ఎందుకు మానుకున్నానో చెబుతాను.

పన్నెండు గంటలకన్నా పని ముగించుకొని వంటింట్లో మూతలు చూసుకొని ఒక్కసారి ఊపిరి పీల్చుకొని గదిలోకి వచ్చాను. గదిలో టేబిల్ మీద పొద్దున ఎనిమిది గంటల నుంచి వారపత్రిక నాకోసం ఎదురుచూస్తున్నది. పనిచేస్తున్నా నన్నమాటేగానీ మనస్సు మాత్రం పత్రికలోని సీరియల్ మీదనే వున్నది. ఎప్పుడెప్పుడు పని పూర్తవుతుందా ఎప్పుడెప్పుడు చదువుదామా అని వుంది. వంట చేస్తూనే మధ్యలో ప్రాణం ఆగక గదిలోకొచ్చి, పత్రిక ఒకసారి బొమ్మలు చూసి, వంటింట్లోకెళ్ళే సరికి స్టౌవ్ మీది పప్పు సగం మాడి పోయింది. భోజనం దగ్గర శ్రీవారు తిట్టబోయే తిట్లను తలచుకొంటూ, ఆలోచిస్తూనే పోపువేసి, వేగిందో లేదో చూసుకోకుండానే, తరిగిన వంకాయ ముక్కల్ని అందులో గుమ్మరించాను. తీరా కలిపిచూస్తే అది వేగనేలేదు నా అశ్రద్ధకు, నన్ను నేనే మందలించుకొన్నాను. అంత తొందరగా వచ్చి టేబిల్ మీద కూర్చున్న పత్రికపై విసుక్కున్నాను. ఏమైతేనేం, వంటయిందనిపించి పదింటికల్లా శ్రీవారికి వడ్డించాను. నా ఆత్రం, నా తొందరా చూసి ఏమనుకున్నారో ఏమో! లేక రాత్రి వ్రాయవలసిన ఫైళ్ళను, వ్రాయకుండా పడుకున్నందుకు ఆలోచించుకుంటున్నారో తెలియదుకానీ, నాపై అక్షింతలు వేయకుండానే భోజనాన్ని ముగించారు. శ్రీవారిని ఆఫీసుకు సాగనంపి, నెమ్మదిగా శ్వాస పీల్చుకున్నాను. గబగబా కంచం ఎత్తి, వంటిల్లు శుభ్రం చేసాను. ముందు పత్రిక చదువుదామనుకున్నాను. కానీ, ఇంతసేపూ ఆగాను గదా! భోజనం చేసి తీరిగ్గా చదువుదామని, భోజనానికి కూర్చున్నాను. చేతి వేళ్ళు కంచంలోని మెతుకుల్ని కలుపుతుంటే, మనస్సు పత్రికలోని సీరియల్ మీదకు పోయింది. క్రిందటి వారం పత్రికలో "కథానాయిక ఇంటినుండి వెళ్ళిపోతున్నది. ఇష్టంలేని బలవంతపు పెళ్ళిని చేసుకోలేక, తన ఇష్టంలేదని తల్లిదండ్రులతో చెప్పలేక, అర్ధరాత్రిపూట, ఒంటరిగా చీకట్లో నడచిపోతున్నది" ఆ తరువాత, ఏమయ్యిందో తెలియదు. ఆమె ఎక్కడికి పోతుందో, పెళ్ళివారు ఎంత గొడవచేస్తారో, ఆమె తల్లిదండ్రులు ఎంతగా విలపిస్తున్నారో, పెళ్ళికి వచ్చిన పెద్దలు ఎంతగా చెవులు కొరుక్కుంటున్నారో, ఇత్యాది నా ప్రశ్నలకు సమాధానం కావాలంటే వెంటనే పత్రిక చదవాలి. ఆలోచిస్తూనే భోజనం చేయసాగాను. మాడిన పప్పు వాసనగొట్టింది. గొంతులోకి పోలేదు. చేసిన కూర, కూరలా లేదు, పచ్చి ముక్కలు తింటున్నట్టుగావుంది. ఇక లాభంలేదని అర్ధాకలితో లేచాను, పని అయిందనిపించుకొని పత్రిక వద్దకు వచ్చేసరికి పన్నెండయింది. కుర్చీని టేబిల్ దగ్గరగా లాక్కుని పత్రిక చేతిలోకి తీసుకున్నాను. నే చదవబోయే "సీరియల్" ఎన్నో పేజీలో వుందో విషయసూచికలో చూస్తున్నాను. ఇంతలో "అమ్మగారూ గుడ్డలేస్తారూ?" ఇందమ్మా మీ గుడ్డలు, లెక్కెట్టుకోండి, అంటూ చాకలి సుబ్బి తయారయ్యింది.

[ తరువాయి 12 వ పుట ]

[7వ పుట నుండి]

## 'పూర్తవని కథ'

ఖర్మరా బాబూ, నీవుగూడా ఇప్పుడే రావాలి. విసుక్కుంటూ లేచాను. ఆ-పని మూడు టవల్స్ నాలుగు బనియన్లు రెండు జాకెట్లు ఐదు ప్యాంట్లు, ఆరు చీరలు, ఐదు షర్టులు, గోడమీద వ్రాసుకొన్న పద్దును. ఒకసారి బయటకు చదవాను. తీరాచూద్దునుగదా! రెండు ప్యాంట్లు చినిగినయి, ఒక జాకెట్టు నాదికాదు. తెల్లషర్టు కాలరుమీది వల్లటి చార అలానే వుంది. ఓ వస్తాదు బనియన్, మా వాటిల్లో కొచ్చింది నా కోపం తారాస్థాయి నందుకుంది ఛీ ఛీ, బట్టలు చాకలికి వేసేకన్నా ఓపిక చేసుకుని, ఇంట్లో వుతుక్కుంటె నయం మనసులో గొణుక్కున్నాను పైకి మాత్రం ఇవి బట్టలనుకున్నావా! లేక కాగితాలనుకున్నావా! నువ్వూ వద్దు, నీ వుతకడమూ వద్దు, గట్టిగా అరిచేసాను.

అమ్మగా రమ్మగారు అంత మాటనకండి. ఆ వెధవ సచ్చినోడు. (మొగుడు) రేత్తిరి తాగొచ్చి బట్టలన్నీకలిపేసిండు. మల్లసారి ట్టుసేయను మీ కాళ్ళట్టుకుంటాను ఆడి జమ్మడ, లగెత్తికెళ్ళి అడిగొత్తా! అయినా, రేవుకాడ వుంటవో, వుండవో చూడండమ్మా రేపియ్యాల్టి కల్లా మీ బట్టలు మీకు తెచ్చిస్తా" అంటూ దండాలు పెడుతున్న సుబ్బిని చూసి నాకోపం ఎగిరిపోయింది. సర్లే పో, మా బట్టలు ఇవతల పెట్టి మిగిలినవి పట్టికెళ్ళు అని" మిగిలిన వాటికి లెక్క రాసుకున్నాను బట్టలు బీరువాలో పెట్టి వచ్చి కూర్చున్నాను చదువుదామని పేజీ తిరగేసి ఆత్రంగా మొదలు పెట్టాను

"నల్లని ఆ భయంకరమైన చీకటిలో, దయ్యాల్లా విరబోసుకున్న చెట్లపక్కనుంచి, "అమ్మాయ్ రాధమ్మా" అంటూ ఎదురింటి పిన్నిగారు గ్లాసు పట్టుకు వచ్చింది. వెధవ పీడ, ఈవిడ ఇప్పుడే ఏతెంచాలి ఛీ, ఛీ, మనసులో విసుక్కుంటూ లేచాను, ఏం పిన్ని, ఇటు మీద వచ్చినట్టున్నావు" విధిలేక ప్రశ్నించాను.

చూడమ్మా రాధమ్మా, మీ బాబాయి గారు ఎక్కడికో పనిమీద వెళ్తున్నారట. "రాత్రి దాకా రాను, కాస్త ఉప్మా చేసి పెట్టమనూ" అన్నారు. తీరా చూద్దును గదా! రవ్వలేదు ఏమనుకోక ఈ గ్లాసుడు రవ్వ ఇయ్యమ్మా" అంటూ గ్లాసు నాచేతికిచ్చింది మహానుభావుడు ఉప్మా ఇప్పుడే తిని వెళ్ళాలి. రాత్రిదాక రాకపోతే, హోటళ్ళు లేవూ! ఇంత పెద్ద నగరంలో ఉప్మా దొరకని హోటలుందా, మనసులో గొణుక్కున్నాను. ఇవ్వకపోతే ఆవిడ ఆ సంగతి ఎన్నిళ్ళకు చేరవేస్తుందో నాకు తెలుసు. అందుకే గ్లాసునిండా రవ్వ తెచ్చి (లేని నవ్వు నా ముఖంనిండా పులుము కొని, ఏం ఫరవాలేదు పిన్ని, పట్టికెళ్ళండి అంటూ ఆవిడ చేతికిచ్చాను.

ఇవ్వ గానే వెళ్ళాలా! ఉహూ, కదల్లేదు. ఏమే [illegible] రాధమ్మా ఈ ఉప్మాలోకి ఉల్లి, పచ్చిమిరపకాయలు కరివేపాకు లేందే బాగోదనుకో! మీ బాబాయిగారికి మహా మతిమరుపు కూరలు తెస్తారా! అసలే ఇయన వేమర్చిపోతారు. ఉట్టా అర్థం తరంగా కావాలంటె ఎక్కడున్నుంచి వస్తాయి. అంటూ ఉపోద్ఘాతం మొదలు పెట్టింది. ఆవిడ బాధ సర్థంచేసుకొన్న నేను వుండు పిన్ని ఏవన్నా వున్నాయో తెచ్చిస్తాను అంటూ కూరల బుట్టలోని, ఐదు పచ్చిమిరపకాయలను, రెండు కరివే

## వేలం ప్రకటన

బందరు సబు కోర్టులో

S. C. No 185 of 1968

E. P. No. 217 of 1969

Between:

యక్కటి వెంకటేశ్వర రావు — D. H. r.

And

Md. యాకూబ్ and others. — J. D. R. s.

ఈ దిగువ షెడ్యూలు దాఖలు ఆస్తిని పైకోర్టువారిచే ది 4-1-71 వ తేదీన 11 గం॥ వేలము వేయబడును.

కృష్ణాజిల్లా అవనిగడ్డ సబురిజిష్ట్రారు వారి తాలూకా రెడ్డిపాలెం గ్రామములో ఉన్నటువంటిన్ని. ఈ నెంబరులో పైను J. D. r. కు హక్కు భుక్తాలు కలిగినటువంటిన్ని ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు అయి వేలము కావలసిన ఆస్తి వివరము ఆర్. ఎస్. నెం. 164/2 య 1—49 ట్లలో గల 0—98 ట్లు లేక 0—40 హెక్టారులకు హద్దులు. తూర్పు సింగం పరిపూర్ణానందం. దక్షిణం గవర్నమెంటు కాలువ. పశ్చిమం రేపల్లె మస్తానమ్మ. ఉత్తరం దాసినేని కృష్ణమూర్తి.

పరా:— య 1-49 సెం॥లలో 0—51 సెం॥ జప్తుకు పూర్వము క్రయముచేయుటచే అది మినహాయించి 0-98 సెం॥ మాత్రమే వేలము జరుగవలసిఉన్నది.

D. Hr. Value Rs. 2000/-

భోగాది వెంకట్రామయ్య

D. Hr. తరపు అడ్వకేటు

పాలు రెబ్బలను తెచ్చి ఆవిడ చేతిలో పోసి, అల్లంలేదు పిన్ని అన్నాను. ఇంక వెళ్లేమన్నట్టు చూస్తూ, మాతల్లే ఇంకా సమయం ఇవిచ్చావు. వస్తానమ్మా, మీ బాబాయిగారు ఎదురు చూస్తుంటారు. అంటూ నిష్క్రమించింది భగవంతుడా ఇంకేమీ ఆటంకాలు లేకుండా చూడు తండ్రీ చేతులు జోడించాను వెంటనే గోడనున్న గడియారం ఒంటిగంట కొట్టింది. గంటవినగానే ఉలిక్కిపడ్డాను. ఎందుకంటె ఒంటిగంట అయిందంటె పనిమనిషి రంగి వచ్చిందన్నమాటె, మాటవుమన్నా ఒక్క నిముషం అటూ ఇటూ నడుస్తుందేమో కాని, ఆ రంగి మాత్రం ఒక్క సెకను అటూ ఇటూ పోనివ్వదు. ఇలా అనుకొనే లోపలే గిన్నె లేయండమ్మా" అంటూ రానే వచ్చింది. "ఇవాళ లేచిన వేళా విసేష మేమిటోగాని, పొద్దుట్నుంచి అన్నిటికి ఆటంకాలే, జాలిగా పత్రిక వైపు చూస్తూ వంటింట్లోకి నడిచాను. దానికి గిన్నె తేసే సరికి నీరసం వచ్చింది. స్టౌ వెలిగించి కాఫీకి నీళ్ళు పెట్టాను. వాట్లో పెద్ద గందరగోళం వినిపించింది. లేచి చూద్దామనిపించింది కాని, లేవలేక పోయాను పక్కవాటాలో పెళ్ళాంచప్పుళ్లు, బాజ్జీ పక్కపు రేడియో గోల, రాజ్యలక్ష్మమ్మగారి నిట్టూర్పులు ఒకటొకటిగా వినవస్తున్నాయి రాజ్యలక్ష్మమ్మగారు పుట్టింటి నుంచి వచ్చింది కామాలు" అనుకొన్నాను రెండు నెల్లనుంచి కాలక్షేపం అవక చస్తున్నాను అయినా మనసులో ఆనందం మాత్రం కలగలేదు. "ఇదిగో ఎవర్రా పిల్లలూ, ఆ బట్టలిప్పి స్నానాలు చేయండి, వెధవ రైళ్ళు ప్రాణాలు పోయినమౌతాయి ఏవండోయ్ ఏమన్నా కూరలు దొరుకుతయ్యేమో చూడండి" అంటూ, పెద్దగా ఆజ్ఞలు జారీ చేస్తున్నది ఆవిడ అడుగులు నా చెవుల్లోని తుప్పు వొదల గొడుతున్నాయి. ఆవిడ వచ్చిందని సంతోషం లేశమాత్రం నాలో కలిగానా, వెంటనే ఆవిడగూడా నామీదకు ఎక్కడ దండయాత్ర కొస్తుందేమోనని భయపడ్డాను. నేభయపడ్డట్టె జరిగింది. "రాధా, సుసీ, పిల్లల్ని, రాధత్తయ్య వాళ్ళింటికి తీసికెళ్ళండర్రా ఈ లోపల వంటచేస్తాను" అంటూ సలహా ఇచ్చింది వాళ్ళకి మాకు గోడ అడ్డం అవటం మూలంగా వాళ్ళు ఎంత చిన్నగా మాట్లాడుకున్నా, మాకు వినిపిస్తుంది రాబోయే వానర సైన్యానికి ఎదురు చూస్తున్నాను కిలకిలలాడుతూ చిట్టి, బాజ్జి, నానీ, వచ్చారు. వస్తూనే "అత్తయ్యా మేం వచేశాం అంటూ నన్ను చుట్టుముట్టారు నేనేం మాట్లాడలేదు అందరికన్నా పెద్దదయిన సుశీల, వాళ్ళ తాతగారి వూరి విషయాలు చెబుతున్నది. అవేమీ నేను సరిగ్గా వినటంలేదు. నీళ్లు కాగినయి కాఫీ కలిపి అందరికి ఇచ్చి నేను తాగాను. రంగి అంట్లుతోమి గడపలో పెట్టి వెళ్ళిపోయింది బాజ్జి, నాని హాల్లో తిరుగుతున్నారు అత్తయ్యా ఈబొమ్మ ఎప్పుడు కొన్నారు మా తాతయ్యా నాకు చిన్నది కొనిచ్చాగ ఏమిటేమిటో అడుగుతున్నారు వాళ్ల ప్రశ్నలకు సమాధానంగా, ఊ: ఆ: అంటున్నాను. సుశీల నాకెదురుగా కూర్చొని" అత్తయ్యా సినిమాలు ఏం చూసావు. అబ్బ రెండు నెల్లనుంచి ఒక్క సినిమా చూడలేదు కొత్త సినిమా ఏం వచ్చింది ప్రశ్నిస్తూనేవుంది. ఇంతలో గదిలో నానీ వాళ్ళ ఏడుపు గొంతులు వినిపించినయి. నేనూ రాధ, సుశీల, గదిలోకి పరుగెత్తాము.

నానీ, బాజ్జి పత్రికకోసం కొట్టుకుంటున్నారు పత్రిక ఇద్దరిచేతుల్లో చినిగిపోయింది నన్ను చూడగనే అత్తయ్యా నానీ, పుస్తకం ఇవ్వటం లేదూ, ఇవ్వమనవా! బాజ్జి రాగం తీస్తున్నాడు నేను బొమ్మలా పత్రికవంకా చూస్తూన్నాను సశీల వాళ్ళిద్దర్ని చెరో రెండు తన్ని "వెధవల్లారా! ఇప్పుడొచ్చారో లేదో అప్పుడే గోలా! ఛీ ఛీ నడవండి. నాన్నగారితో చెప్పి మీ తోలు ఒలిపిస్తాను, అంటూ వాళ్ళని రెక్కపట్టుకు లాక్కెళ్లింది వాళ్ళ వెనకే రాధా, చిట్టీ వెళ్ళిపోయాగు వానవచ్చి వెలిసినట్టుగావుంది. నెమ్మదిగా వచ్చి పత్రిక చేతిలోకి తీసుకన్నాను. సీరియల్ పేజీలన్నీ చినిగిపోయాయి. కొన్ని కాగితాలు క్రిందపడి గాలికి రెపరెపా కొట్టుకుంటున్నాయి అవి నావైపు చూసి వెక్కిరిస్తున్నట్టుగా వున్నాయి. నా కోపమంతా రాజ్యలక్ష్మమ్మగారి పిల్లల మీదకు పోయింది. ఛీ ఛీ క్రమశిక్షణ లేని పిల్లలు, ఇంతమంది వచ్చే ఇదే గోల, సరాయి ఇళ్ళకొస్తే ఎట్లా వుండాలో నేర్పక్కర్లేదూ! కసంగా సణుగుతూ ఆ సాయింత్రం దాకా తిట్టుకుంటూనే వున్నాను తరువాత అన్నికోపాలు, పత్రిక మీదకు వెళ్ళినయి, గబగబా పత్రిక తీసికెళ్ళి అటకమీద పారేశాను. ఇక పత్రిక చదవకూడదనుకున్నాను. దాకోసం వారమంతా ఎదురుచూడటం, వచ్చాక చదవటానికై బాధపడటం" ఇదంతా అనవసరమనిపించింది. అప్పట్నుంచి పత్రిక తెప్పించటం మానుకున్నాను. పత్రిక అంటేనే ఒక అర్థమైన కోపం" నాకు. ఇదీ అసలు జరిగిన సంగతి అప్పటినుంచి పత్రికలు తెప్పించటం మానేశాను తీరిక సమయాల్లో కుట్టుకోడమో, లేక పనిచేసుకోవటమో చేస్తున్నాను ★

ఏజంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ముఖ్య కేంద్రాలలోను 'చుక్కాని తమ స్వంత బాధ్యతపై విక్రయించగల, డిపాజిటు కట్టగల ఏజంట్లు కావలెను.

మేనేజరు చుక్కాని,
సుల్తాన్ బజార్, హైద్రాబాద్